మహిమని రూమర్ లేవదీశాను.

ఈ విషయం నేను చెప్పినట్టు గోపాలానికి తెలియకుండా జాగత్త పడ్డాను. నిజానికి పాపం గోపాలానికి అసలు ఏ పత్రిక వాళ్ళు తెలియరు. అంతా అతని మెరిట్ మీదే జరిగిందని నాకు తెలుసు. కానీ మూర్ఖులైన నా క్లాసుమేట్స్ నేను లేపిన రూమర్ నిజమని నమ్మారు! నాలో 'ఈర్ష్య' కాస్త తృప్తి పడింది.

* * *

కాలం సాగిపోతోంది... నాకూ కథలు రాయాలని కోరిక కలిగింది. అతి కష్టంమీద రెండు మూడు కథలు రాసి వివిధ పత్రికలకు పంపాను.

కానీ అవి తిరిగి వచ్చేసాయి.

అయినా నేను నిరాశ చెందకుండా


ఎ.వి.కనకదుర్గ

కేరాఫ్ ఎ.వి.రమణరావు
ఫ్లాట్ నెం.డి–14,
50, లాటిన్ బ్రిడ్జిరోడ్
మద్రాస్–41.


## తనదాకా వస్తే

రాయడం కొనసాగిస్తూనే ఉన్నాను.

అనుకోకుండా నా కథ అచ్చయింది. నా ఆనందానికి అవధులేదు... వైట్లీ సర్క్యులేటెడ్ పత్రికలో పడడం... ఓహ్ నా పాదాలు భూమిమీద నిలువట్లేదు... గాల్లో తేలిపోతున్నట్లు ఫీలింగ్... హుషారుగా నా కథ పడ్డ ఇష్యూని నా క్లాస్‌మేట్స్ అందరికి చూపాను. అందరూ నన్ను ఆకాశానికి ఎత్తినారు.

ఆ రోజు గోపాలం రాలేదు. టైమ్ చూసుకున్నాను అరున్నర. గబగబా నా రూమ్‌కేసి అడుగులేశాను. నా అడుగులు అక్కడ ఆగిపోయాయి. నా రూంమేట్ అండ్ క్లాస్‌మేట్స్ "గోపాలం గాడిలాగే.. వీడి కథకూడా... రికమెండేషన్ ద్వారా అచ్చయి ఉంటుంది... లేకపోతే వీడి మొహం వీడు కథ రాయడం పత్రికలో పడ్డం..." అందరూ హేళనగా కలిసి నవ్వుతున్నారు. నా తలలో నరాలు చిట్లినట్లయింది.

ఒక్కసారి నన్ను నీరసం ఆవహించింది. దిక్కుతోచక అక్కడే నిలబడిపోయాను... గోపాలం ఎంత ఫీల్ అయ్యుంటాడో?! నా దాకా వస్తే గాని నాకు తెలియలేదు. గోపాలం 'భూమి' చేత బుచ్చుకొని మెల్లిగా నా దగ్గరకు వచ్చాడు. "ఒరేయ్ విష్ణు! కంగ్రాట్స్! చాలా బాగా రాసావు. ట్రై ఎండ్ ట్రై తప్పక నీ కథలు పబ్లిష్ అవుతాయి... అయ్ రియల్లీ అప్రిషియేట్ యూ!" మనస్ఫూర్తిగా మెచ్చుకున్నాడు... గతం మెదిలింది సిగ్గులో తలదించుకున్నాను.

"గోపాల్ యూ ఆర్ రియల్లీ గ్రేట్!" మనఃస్ఫూర్తిగా అభినందించాను మనసులోనే.

*

ఇల్లు దొరికింది. వెంటనే బయలుదేరి రావలెను' అని శ్రీవారి దగ్గరినుండి లెటర్ రావడంతో మర్నాడే నన్ను ఆయన దగ్గరికి పంపించే ఏర్పాట్లు మొదలుపెట్టారు అమ్మా, నాన్న.

తమ్ముడు దించేసి వెళ్లిపోయాడు.

ఒంటరి సంసారం. అత్తా, ఆడబిడ్డల పోరు లేదు. హాయిగా ఉంది జీవితం అనుకున్నాను.

కొత్త సంసారం, కొత్త మురిపాలు.

ఉదయం తొమ్మిదింటికి ఆయన ఆఫీసుకి వెళ్ళిపోగానే ఎంతో ఒంటరితనం.

ఉన్నంతసేపూ తన అల్లరితో, చిలిపి పనులతో రెచ్చగొడుతూ, ఏడిపిస్తూనే ఉంటారు. సాయంత్రం రాగానే తయారయి అలా షికార్‌కి వెళ్లిరావడం. ఇష్టముంటే బయటే తినేవాళ్ళం. లేకపోతే వచ్చాక కలిసి కబుర్లు చెప్పుకుంటూ వంట చేసి ఇద్దరం కల్సి భోజనం చేయడం.

హాయిగా గడిచిపోతున్న నా జీవితంలోకి అపశృతిలా తగిలాడు ఎదురింటి మనోజ్. వాకిట్లో నిలబడితే నా వైపే చూడటం, అద్దం దగ్గర నిలబడి జడ వేసుకుంటూంటే కిటికీలో నుండి ఈలకొట్టడం, మేడమీద బట్టలు ఆరేస్తుంటే తదేకంగా నా వైపు చూడటం.

ఈ టీజింగ్ భరాయించలేక పోతున్నాను. శ్రీవారికి వాడి సంగతి అంతా చెబుదామనుకున్నాను. మళ్లీ ఎందుకో విరమించుకొన్నాను. లేనిపోని కొట్లాటలు అవుతాయనిపించింది.

రాను రాను వాడి అల్లరి మరీ ఎక్కువైంది. డాబాపై బట్టలారేస్తుంటే ఓ చీటీ ఉండలా చుట్టి విసిరాడు. 'రాస్కెల్' అనుకుంటూ


ముచ్చర్ల రజనీ శకుంతల

110, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్.


## అల్లరోడు

విప్పిచూశాను. వీడి పని పట్టాలి ఎలాగైనా అనుకున్నాను. 'ఐ లవ్ యూ డార్లింగ్' అని ఉంది. సంతకం లేదు. శ్రీవారితో చెప్పి గొడవ తెచ్చుకునే కన్నా మరో ఇల్లు చూసుకోడం మంచిదనిపించింది. నాల్రోజుల్లో హిమాయత్‌నగర్‌లో మరో ఇల్లు సంపాదించాను. శ్రీవారు వద్దంటున్నా వినిపించుకోకుండా ఆ ఇంట్లోకి మారిపోయాం.

కొత్త ఇంట్లోకి వచ్చిన నాలుగో రోజు బయట చెట్లకి నీళ్లు పోస్తుంటే ఓ కుర్రాడు వచ్చి చిన్న చీటీ అందించి వెళ్ళిపోయాడు. తెరచి చూశాను.

సారీ అక్కా!

నిన్ను బాధపెట్టాను. అతి చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకుని పుట్టింటికి చేరిన మా అక్కయ్యను మీ శ్రీవారు తన చేష్టలతో లేనిపోని ఆశలను రేపుతున్నారు.

చక్కని భార్యవి నువ్వుండగా ఇది తగునా? నా అక్కను కాపాడుకోడానికి చిన్న నాటకం ఆడాను. నేను కోరుకున్నట్లే నా బాధ పడలేక ఇల్లు మారారు. థాంక్స్. మీ శ్రీవారిని అదుపులో ఉంచుకోవాల్సిన బాధ్యత నీదే.

నీ తమ్ముడు లాంటి
మనోజ్

ఉత్తరం చదివిన నేను పాపం! తమ్ముడా! అనుకుంటూ లోనికి నడిచాను.

*

## కాబోయే కథకులకు కాసిని చిట్కాలు


మైనంపాటి భాస్కర్


* కానీ కాగితంమీద పెట్టడం మొదలెట్టగానే ఊహలోని లోపాలూ, లోటుపాట్లూ బయటపడి మనల్ని ఛాలెంజ్ చేస్తాయి.

* కాగితంమీద పెట్టడం అంటే మొత్తం కథని రాసెయ్యనక్కర్లేదు.

* ఒక్కో సన్నివేశం ఒక్కొక్క పంక్తిగా, మొత్తం కథని పది పన్నెండు పంక్తుల్లో, ఒకదానికింద ఒకటి రాసెయ్యండి.

* వాటిని చదివి చూసుకోండి. సన్నివేశాల క్రమం సరిగా వుందో లేదో తెలిసిపోతుంది.

* ఈ పది పంక్తులే మళ్ళీ రాయండి. మళ్ళీ రాయండి.

ఎందుకంటే


మరికొన్ని వచ్చేవారం